ఈ-పేపర్ తెలుగు డైలీ 8PM

ఇయ్యాల్టి NEWS

Local 2 GlobaL

https://epaper.eyyaltynews.com/

మంగళవారం 01, ఆగస్టు 2023


**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, ఆగస్టు 1**

బీఆర్ఎస్ సీనియర్ నేత ఎర్రబోలు నరసింహారెడ్డి పుట్టిన రోజు వేడుకలు ఇయ్యాల గోల్నాక క్యాంపు ఆఫీసులో ఘనంగ నిర్వహించారు. ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ నరసింహారెడ్డి చే కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు.బీఆర్ఎస్ నాయకులు పులిజాల గెల్వయ్య, మోర శ్రీరాములు ముదిరాజ్, కాలేరు రాజు, ఆర్కే బాబు, రెడ్డిపాక రాము, కాలేరు రామకృష్ణ తదితరులు ఉన్నారు.





**భారీగా తగ్గిన సిలిండర్ ధర** 2




**టీ టెట్ 2023 నోటిఫికేషన్ రిలీజ్... ముఖ్యమైన తేదీలు ఇవే...** 2



**మొన్న మణిపూర్‌లో మంటలు.. ఇప్పుడు హర్యానాలో హింస.. ఘర్షణల్లో నలుగురు మృతి!** 2



కాచిగూడ బస్ డిపోలో కార్మికులతో కలసి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

# ఆర్టీసీ కార్మికుల సంబురం..

## కాచిగూడ బస్ డిపోలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

### కార్మికుల దశాబ్దాల కల నెరవేర్చిన ఘనత సీఎం కేసీఆర్‌దే

### ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, ఆగస్టు 1:** ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసినందుకు కృతజ్ఞతగా సీఎం కేసీఆర్ చిత్ర పటానికి ఇయ్యాల మంగళవారం కాచిగూడ బస్ డిపోలో పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో ఆర్టీసీ కార్మికుల పాత్ర క్రియాశీలకంగా ఉండేదన్నారు. ఆర్టీసీ కార్మికుల దశాబ్దాల కల నెరవేర్చిన ఘనత సీఎం కేసీఆర్‌దే అన్నారు. ఈ కార్య క్రమంలో కాచిగూడ డిపో మేనేజర్ జి. ఆంజనేయులు, డిపో సీఐ కె. శ్రీని వాసులు, సుభాషిని, బాలమణి, ఇందిరాగాంధీ, విక్రమ్, టీవీ రెడ్డి, ఎస్ ఎస్ నారాయణ, బీఆర్ఎస్ నాయకులు పులిజాల గెల్వయ్య , ఎర్రబోలు నర్సింహారెడ్డి, మోర శ్రీరాములు ముదిరాజ్, ఆర్కే బాబు, రెడ్డిపాక రాము, కాలేరు రామకృష్ణ, సురేశ్ గౌడ్, కాలేరు రాజు, మన్నె శ్రీనివాస్ యాదవ్, బాలరాజ్ తో పాటు డిపో కార్మికులు పాల్గొన్నారు.

## రూ.2 కోట్లతో తిరుమల నగర్ డెవలప్‌మెంట్

### - ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, ఆగస్టు 1:** తిరుమలనగర్ ను రూ. 2కోట్ల వ్యయంతో పూర్తిగా డెవలప్ చేస్తామని ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ తెలిపారు. ఇయ్యాల మంగళ వారం గోల్నాక డివిజన్ తిరుమల నగర్‌లో అధికారులతో కలిసి పర్యటించారు. స్థానికులను అడిగి సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం అక్కడ కొత్తగా ఏర్పాటు చేస్తున్న సీసీ రోడ్డు పనులు, డ్రైనేజీ లైన్లు, వాటర్ పైప్ లైన్ పనుల నాణ్యతను పరిశీలించారు. జీహెచ్ ఎంసీ, జలమండలి అధికారులు సమ న్వయంతో పనిచేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో అధి కారులు, నాయకులు పాల్గొన్నారు.



తిరుమలనగర్‌లో సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

# అన్నాభావు సాఠేకి భారతరత్న ఇవ్వాలి

## మహారాష్ట్ర ప్రభుత్వం నామినేట్ చేయాలి : సీఎం కేసీఆర్

**ఇయ్యాల్టి న్యూస్, మహారాష్ట్ర, ఆగస్టు 1:** మహారాష్ట్ర దళిత నేత అన్నాభావు సాఠే కవిత్వాలు అణగారిన వర్గాల కోసమే అని చెప్పారు మన ముఖ్యమంత్రి కేసీఆర్. ఆయన పుట్టిన స్థలానికి రావడం తనకు చాలా ఆనందంగా ఉందన్నారు. మహారాష్ట్ర దళిత నేత అన్నాభావు సాఠే 103వ జయంతి వేడుకల్లో బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. వాటేగావ్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో కేసీఆర్ పాల్గొని.. మాట్లాడారు. రష్యా వంటి దేశం అన్నాభావు సాఠేని గుర్తించిందని, కానీ.. భారతదేశం అన్నాభావు సాఠేని గుర్తించలేదన్నారు సీఎం కేసీఆర్. రష్యా ప్రధాన లైబ్రరీలో అన్నాభావు సాఠే విగ్రహాన్ని ప్రతిష్టించారని చెప్పారు. ఆయన రచనలు ప్రతి ఒక్కరూ ఆచరించదగినవన్నారు. అన్నాభావు రచనలు అన్ని భాషల్లోకి ట్రాన్స్ లేట్ చేయాలని డిమాండ్ చేశారు. అన్నాభావుకి భారతరత్న ఇవ్వాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీని డిమాండ్ చేశారు. ఈ విషయంలో మహారాష్ట్ర ప్రభుత్వం నామినేట్ చేయాలని కోరారు. ముఖ్యమంత్రి కేసీఆర్.. జై మహారాష్ట్ర, జై భారత్ అంటూ ప్రసంగం ముగించారు. అంతకుముందు.. కొల్హాపూర్ లోని మహాలక్ష్మీ అంబాబాయి ఆలయానికి వెళ్లారు. అక్కడ ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వేద పండితులు కేసీఆర్‌ను ఆశీర్వదించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో కేసీఆర్ మాట్లాడారు.





# ఈనెల 6న రాష్ట్రానికి ప్రధాని మోదీ..

## 21 అమృత్ భారత్ స్టేషన్లకు శంకుస్థాపన..

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, ఆగస్టు 1:** దేశంలో రైల్వేస్టేషన్ల సామర్థ్యాన్ని పెంచడం, ప్రయాణీకుల అవసరాలకు తగ్గట్లుగా అధునాతన సౌకర్యాలతో ఆధు నీకరించడం కోసం కేంద్ర ప్రభుత్వం 'అమృత్ భారత్ స్టేషన్ల' పథకాన్ని ప్రారంభించిన సంగతి తెలిసిందే. దేశవ్యాప్తంగా జరుగుతున్న ఈ కార్యక్రమంలో భాగంగా.. తెలంగాణలో మొత్తం 39 స్టేషన్లను గుర్తించి వీటిని సంపూర్ణంగా ఆధునీకరించాలని నిర్ణయించారు. ఇందులో మొదటి విడతగా తెలంగాణ నుంచి 21 స్టేషన్లకు సంబంధించిన పనులు ఆగస్టు 6వ తేదీన ప్రధానమంత్రి నరేంద్రమోదీ చేతుల మీదుగా ప్రారంభం కానున్నాయి.

రైల్వే స్టేషన్ల ఆధునీకరణ కోసం ప్రారంభించిన 'అమృత్ భారత్ స్టేషన్ల' పథకంలో భాగంగా.. స్టేషన్లను ఆధునీకరించడంతోపాటు స్టేషన్ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచడం, స్టేషన్లో స్వచ్ఛత ఉండేలా చూడటం, ప్రయాణీకులు వెయిటింగ్ హాల్స్ (వేచి ఉండే గదులు), టాయిలెట్స్, లిఫ్ట్‌లు, ఎస్కలేటర్లు, ఉచిత వై-ఫై సదుపాయాన్ని కల్పించడం, స్థానిక ఉత్పత్తులకు సరైన గుర్తింపు కల్పించేందుకు 'వన్ స్టేషన్ వన్ ప్రొడక్ట్' దుకాణాలు, ప్రయాణీకులకు అవసరమైన సమాచారం అందించే వ్యవస్థలు, ఎగ్జి క్యూటివ్ లాంజ్‌లు, స్టేషన్ ముందు, వెనక భాగాల్లో మొక్కల పెంపకం, చిన్న గార్డెన్లు వంటి ఏర్పాట్లు చేస్తారు. స్టేషన్ల అవసరాలకు అనుగుణంగా బిజినెస్ మీటింగ్స్ కోసం ప్రత్యేక ఏర్పాట్లు కూడా చేయ నున్నారు. దీంతోపాటుగా అవసరమైన నిర్మాణాలు చేప ట్టడం, నగరానికి ఇరువైల ఉన్న ప్రాంతాలను అను సంధానం చేయడం, దివ్యాంగులకోసం ప్రత్యేక ఏర్పాట్లు, సుస్థిర-పర్యావరణ అనుకూల పరిష్కారాలు, పట్టాలకు ఇరువైపులా కాంక్రీట్ బాటలు, రూఫ్ ప్లాజాలు (అవసరాన్ని బట్టి), దీర్ఘకాలంలో అవసర మయ్యే ఇతర వసతులను కూడా 'అమృత్ భారత్ స్టేషన్ల' పథకంలో భాగంగా చేపట్టనున్నారు.

# పార్కింగ్ సమస్య పరిష్కారానికి సలహాలివ్వండి.. : మంత్రి కేటీఆర్



**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, ఆగస్టు 1:** దేశంలోని ప్రధాన నగరాల్లో పార్కింగ్ సమస్య పెను సవాలుగా మారుతోందని మంత్రి కేటీఆర్ అన్నారు. హైదరాబాద్లోని పార్కింగ్ సమస్యల్ని పరిష్కిరించాలని కోరుతూ ఆయన ట్విటర్లో నెటిజన్లను కోరారు. హైదరాబాద్‌లో చాలా ప్రాంతాల్లో పార్కింగ్ ప్రధాన సమస్యగా మారింది. సికింద్రాబాద్, ఓల్డ్ సిటీల్లోని మార్కెట్లకు దగ్గరలోని ప్రభుత్వ స్థలాలను గుర్తించి.. అందులో పార్కింగ్ కోసం బిల్డింగ్‌లను నిర్మించాలని బిపిన్ సక్సేనా అనే నెటిజన్ ట్విట్టర్ ద్వారా మంత్రి కేటీఆర్‌ను కోరారు. ఈ మేరకు ట్రాఫిక్ సమస్యను పరిష్కరించే ఐడియాతో ఒక వీడియోను పోస్టు చేశారు. స్పందించిన మంత్రి .. దేశంలోని అన్ని ప్రధాన నగరాలకు పార్కింగ్ అనేది ప్రధాన సమస్యగా మారిందన్నారు. పార్కింగ్ సమస్య తలెత్తకూడదనే.. కొత్తగా నిర్మించబోయే మెట్రో మార్గాల్లో పెద్ద ఎత్తున పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేసి పార్క్ అండ్ రైడ్ మోడ్‌ను ప్రయోగాత్మకంగా ప్రయత్నించబోతున్నామని వివరించారు. పార్కింగ్ ప్రాబ్లెమ్ పరిష్కరించడానికి పలువురు నెటిజన్లు సూచనలు చేశారు.



**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, ఆగస్టు 1**

బీఆర్ఎస్ సీనియర్ నేత ఎర్రబోలు నరసింహారెడ్డి పుట్టిన రోజు సందర్భంగా సేవా కార్యక్రమం నిర్వహించారు. గోల్నాక లంక ప్రభుత్వ బడిలో విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. బీఆర్ఎస్ నాయకులు పులిజాల గెల్వయ్య, మోర శ్రీరాములు ముదిరాజ్ తదితరులు ఉన్నారు.

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, ఆగస్టు 1**


అంబర్ పేట డివిజన్ నరేంద్ర నగర్‌లో లోకల్ కార్పొరేటర్ విజయ్ కుమార్ గౌడ్ డ్రైనేజీ సమస్యను సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. వెంటనే సమస్య పరిష్కరించాలని ఆయన ఆదేశించారు. జలమండలి అధికారులు ఏఈ యాదగిరి రెడ్డి, ఇంచార్జ్ నరసింహ, వర్క్ ఇన్ స్పెక్టర్ రమేశ్ ,లైన్మెన్ రాజేష్, బీఆర్ఎస్ నాయకులు డివిజన్ అధికార ప్రతినిధి మహేష్ ముదిరాజ్, శానూర్, లత, రంగు ఉదయ్ గౌడ్, దినేష్, సంతోష్ చారి తదితరులు ఉన్నారు.



# 108 ఉద్యోగులకు గుడ్ న్యూస్..

## త్వరలో వేతనాలు పెంచుతాం: హరీష్ రావు

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, ఆగస్టు 1:** 108 ఉద్యోగులకు 4 స్లాబులుగా వేతనాలు పెంచుతామని మంత్రి హరీష్ రావు తెలిపారు. రాష్ట్రం ఏర్పడినపుడు 108 వాహనాలు 321 వాహనాలుంటే ఇపుడు రూ. 455 కు పెంచామన్నారు. గతంలో తెలంగాణలో లక్ష జనాభాకు ఒక 108 వాహనం ఉంటే ఇపుడు ప్రతి 75 వేల మందికి ఒక 108 వాహనం ఉందన్నారు. పాత వాహనాల స్థానంలోనే అమ్మఒడి వాహనాలను ప్రారంభించామని పేర్కొన్నారు. వైద్య రంగంలో దేశానికే తెలంగాణ ఆదర్శంగా నిలిచేలా ఎన్నో కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు. ప్రభుత్వ వైద్యం పట్ల ప్రజలకు నమ్మకం పెరిగిందన్నారు. దేశంలోనే తెలంగాణ వైద్య ఆరోగ్య శాఖ ఆదర్శప్రాయం అయిందని మంత్రి చెప్పారు. తెలంగాణ వైద్య, ఆరోగ్య శాఖలో సీఎం కేసీఆర్ ఐదు అంచెల వ్యవస్థను ఏర్పాటు చేశారని మంత్రి హరీష్ రావు తెలిపారు. రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖను నీతి ఆయోగ్ సైతం అభినందించిందని గుర్తు చేశారు. మళ్లీ కరోనా లాంటి విపత్తులు వచ్చినా.. తెలంగాణ వైద్య ఆరోగ్య రంగం తట్టుకునేలా నిలిచిందని చెప్పారు. జననం నుంచి మరణం వరకు వైద్య, ఆరోగ్య సేవలు అందిస్తున్నామని చెప్పారు. హైదరాబాద్ నెక్లెస్ రోడ్ పీపుల్ ప్లాజాలో 108 అంబులెన్స్ లు, అమ్మఒడి వాహనాలను సీఎం కేసీఆర్ ప్రారంభించారు. మొత్తం 204 అంబులెన్స్ లు, 34 పరమపద వాహనాలు, 228 అమ్మఒడి వాహనాలకు జెండా ఊపి స్టార్ట్ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్య,ఆరోగ్యశాఖ మంత్రి హరీష్ రావు , ఇతర నేతలు పాల్గొన్నారు.



# బండారి సంతోష్ కుమార్ మరణం పార్టీకి తీరని లోటు: జి.కిషన్ రెడ్డి

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, ఆగస్టు 1:** ఇటీవల గుండె పోటుతో మృతి చెందిన బీజేపీ కాచిగూడ డివిజన్ బీజెపి అధ్యక్షులు బండారి సంతోష్ కుమార్ సంతాప సభ బర్కత్ పుర నగర పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర బీజెపి అధ్యక్షులు, కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి హాజరై .. సంతోష్ చిత్రపటం వద్ద నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సంతాప సభలో ఆయన మాట్లాడుతూ.. సంతోష్ ప్రజలకు చేసిన సేవా కార్యక్రమాలతో పాటు పార్టీ కోసం చేసిన సేవలను ఆయన కొనియాడారు. ఆయన మరణం పార్టీకి తీరని లోటని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీజేపీ ఉపాధ్యక్షులు చింతల రామచంద్రారెడ్డి, పార్లమెంట్ కన్వీనర్ రాజశేఖర్ రెడ్డి, హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎన్ గౌతమ్ రావు, బి వెంకట్ రెడ్డి, గోలి మధుసూదన్ రెడ్డి, పాపారావు, జిహెచ్ఎంసి ఫ్లోర్ లీడర్ శంకర్ యాదవ్, కె.రమేష్ యాదవ్, కృష్ణ గౌడ్, గీతా మూర్తి, కార్పొరేటర్లు, ఉమా రాణి, వై అమృత, బి.పద్మ , ఏడెల్లి అజయ్ కుమార్, వినోద్ యాదవ్, సూర్య ప్రకాష్ సింగ్, శ్యామ్ రాజ్, డివిజన్ అధ్యక్షులు రమణా నాయుడు, నాగభూషణం చారి, రవీందర్ గౌడ్, చుక్క జగన్, కృష్ణ కుమార్, సుభాష్ పటేల్ గౌడ్, శీర్ సాగర్, యశ్వంత్, నాగరాజు చారి, శ్రీధర్ గౌడ్, ప్రవీణ్, జ్యోతి, ప్రతిభ తదితరులు పాల్గొన్నారు.



ఇయ్యాల్టి NEWS
Local 2 GlobaL
https://epaper.eyyaltynews.com/

## ఢిల్లీలో తెలంగాణ కాంగ్రెస్ ఎంపీల ధర్నా

### వరద బాధితులను ఆదుకోవాలని రేవంత్ డిమాండ్

**ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ, ఆగస్టు 1:** ఢిల్లీలో తెలంగాణ భవన్ ముందు ఆందోళనకు దిగారు పీసీసీ చీఫ్ రేవంత్, ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఇతర ముఖ్య నేతలు. నష్టపోయిన రైతులు, సామాన్య ప్రజలను ప్రభుత్వం ఆదుకోవాలని తెలంగాణ భవన్ లోని అంబేద్కర్ విగ్రహం ముందు నిరసనకు దిగారు.వర్షాలు, వరదలతో ప్రజలు ఇబ్బందులు పడుతుంటే.. సీఎం కేసీఆర్ మహారాష్ట్రలో రాజకీయ పర్యటనలు చేస్తున్నారని విమర్శించారు. దొరల పాలనలో రైతులకు మిగిలింది ఏమీ లేదన్నారు. దొరల రాజ్యం పోయి రైతుల రాజ్యం రావాలన్నారు. కేసీఆర్ రైతు హంతకుడని..రైతులకు వెంటనే నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో 20 లక్షల ఎకరాలకు నష్టపరిహారం చెల్లించాలన్నారు.







## ఢిల్లీకి సంబంధించి ఏ చట్టాన్నైనా రూపొందించే అధికారం పార్లమెంటుకు ఉంది: అమిత్ షా

### ఢిల్లీ ఆర్డినెన్స్ బిల్లును లోక్ సభలో ప్రవేశ పెట్టిన అమిత్ షా

### బిల్లును తీవ్రంగా వ్యతిరేకిస్తున్న విపక్షాలు

### రాజకీయ దురుద్దేశాలతోనే బిల్లును విపక్షాలు అడ్డుకుంటున్నాయన్న అమిత్ షా

**ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ, ఆగస్టు 1:** దేశ రాజధాని ఢిల్లీలో ప్రభుత్వ అధికారుల నియామకాలు, బదిలీలకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం ఢిల్లీ పరిపాలన సేవల నియంత్రణ బిల్లును తీసుకొచ్చిన సంగతి తెలిసిందే. ఈ బిల్లును కాసేపటి క్రితం కేంద్ర హోంమంత్రి అమిత్ షా లోక్ సభలో ప్రవేశ పెట్టారు. ఈ సందర్భంగా అమిత్ షా మాట్లాడుతూ... ఢిల్లీకి సంబంధించి ఏ చట్టాన్నైనా తీసుకొచ్చే అధికారాన్ని పార్లమెంటుకు రాజ్యాంగం కల్పించిందని చెప్పారు. చట్టాన్ని తీసుకొచ్చే అధికారం కేంద్ర ప్రభుత్వానికి ఉందని గతంలోనే సుప్రీంకోర్టు తెలిపిందని అన్నారు. కేవలం రాజకీయ పరమైన దురుద్దేశాలతోనే బిల్లును అడ్డుకునేందుకు విపక్షాలు ప్రయత్నిస్తున్నాయని విమర్శించారు. బిల్లును అనుమతించాలని స్పీకర్ ను కోరారు. విపక్షాల ఆందోళనల మధ్యే బిల్లును స్పీకర్ స్వీకరించారు.

## ఆంగ్ సాన్ సూకీకి క్షమాభిక్ష..

### జైలు శిక్షను తగ్గించిన మయన్మార్ సైనిక ప్రభుత్వం

### సూకీపై మొత్తం 19 కేసులు పెట్టిన సైనిక ప్రభుత్వం

### తాజాగా ఐదింట్లో విముక్తి.. తగ్గనున్న ఆరేళ్ల జైలు శిక్ష

### మాజీ అధ్యక్షుడు విన్ మైంట్ సహా 7 వేల మందికి క్షమాభిక్ష

**ఇయ్యాల్టి న్యూస్, మయన్మార్, ఆగస్టు1:** మయన్మార్ నేత, నోబెల్ బహుమతి విజేత ఆంగ్ సాన్ సూకీకి జైలు శిక్ష నుంచి ఊరట లభించింది. సైనిక



ప్రభుత్వం ఆమెకు క్షమాభిక్ష ప్రకటించింది. సూకీపై నమోదైన మొత్తం 19 కేసుల్లో ఐదింట్లో విముక్తి కల్పించింది. మొత్తం 33 ఏళ్ల జైలు శిక్ష పడగా.. అందులో ఆరేళ్ల శిక్ష ఆమెకు తగ్గనుంది. మయన్మార్‌లో నిర్వహించే బౌద్ధ పండుగ సందర్భంగా సూకీ, దేశ మాజీ అధ్యక్షుడు విన్ మైంట్ సహా మొత్తం ఏడు వేల మంది ఖైదీలకు సైనిక ప్రభుత్వం క్షమాభిక్ష ప్రసాదించింది. దీంతో విన్ మైంట్‌కు కూడా నాలుగేళ్ల శిక్ష తగ్గనుంది. సైనిక పాలనకు వ్యతిరేకంగా నిరసనలు చేపట్టినందుకు సూకీని తొలిసారి 1989లో గృహ నిర్బంధంలో ఉంచారు. ఈ నేపథ్యంలో ఆమెను 1991లో నోబెల్ బహుమతి వరించింది. 2010లో సూకీకి గృహ నిర్బంధం నుంచి విముక్తి లభించింది.2015, 2020లో జరిగిన ఎన్నికల్లో వరుసగా సూకీ పార్టీ విజయం సాధించింది. అయితే 2021లో ప్రజాస్వామ్య ప్రభుత్వాన్ని సైన్యం కూల్చివేసింది. పలు కేసుల్లో సూకీని దోషిగా తేల్చిన కోర్టు జైలు శిక్ష విధించింది. అప్పటి నుంచి జైలులో ఉన్న సూకీని గత వారం గృహ నిర్బంధానికి తరలించారు.

### స్వార్థ ప్రయోజనాలతో రాష్ట్ర ఖజానా ఖాళీ చేస్తే..

## ఆ భారం ప్రజలపైనే..! : మోదీ

**ఇయ్యాల్టి న్యూస్, పూణె, ఆగస్టు 1:** ఏ పార్టీ అయినా.. తన స్వార్థ ప్రయోజనాల కోసం రాష్ట్ర ఖజానాను ఖాళీ చేస్తే దాని భారం ప్రజలే భరించాల్సి ఉంటుందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. విదేశీ వలసవాదులు పెట్టిన పేర్లను మారుస్తుంటే కొందరు ఇబ్బందిగా భావిస్తున్నారని విమర్శించారు. పరస్పర విశ్వాసం లేనిచోట అభివృద్ధి అసాధ్యమని వ్యాఖ్యానించారు. పుణె పర్యటనలో భాగంగా 'లోకమాన్య తిలక్ జాతీయ అవార్డు' స్వీకరించడంతోపాటు పలు కార్యక్రమాల్లో పాల్గొన్న ప్రధాని మోదీ.. కర్ణాటక, రాజస్థాన్‌లలోని కాంగ్రెస్ ప్రభుత్వాలపై విరుచుకుపడ్డారు. 'ఒకవైపు పుణె వేగంగా అభివృద్ధి చెందుతోంది. మరోవైపు.. బెంగళూరులో ప్రస్తుతం ఏం జరుగుతోందో చూస్తున్నాం. బెంగళూరుతోపాటు రాష్ట్ర అభివృద్ధికి నిధులు లేవని కర్ణాటక ప్రభుత్వం స్వయంగా అంగీకరించింది. పెద్ద పెద్ద వాగ్దానాలు ఇచ్చి ఆ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. రాజస్థాన్‌లోనూ అదే పరిస్థితి. అక్కడ అప్పులు పెరుగుతున్నాయి. అభివృద్ధి నిలిచిపోయింది. ఏ పార్టీ అయినా.. తన స్వార్థ ప్రయోజనాల కోసం రాష్ట్ర ఖజానాను ఖాళీ చేస్తే దాని భారం ప్రజలపైనే పడుతుంది' అని రెండు రాష్ట్రాల్లో కాంగ్రెస్ పాలనను ఉద్దేశించి ప్రధాని మోదీ విమర్శలు గుప్పించారు.



### మొన్న మణిపూర్‌లో మంటలు.. ఇప్పుడు హర్యానాలో హింస..

# ఘర్షణల్లో నలుగురు మృతి!

### నుహ్ జిల్లాలో యాత్ర చేపట్టిన విశ్వ హిందూ పరిషత్

### యాత్రను అడ్డుకున్న ఓ వర్గం యువకులు

### రెండు వర్గాల మధ్య ఘర్షణ.. వాహనాలకు నిప్పు

### రాళ్లు రువ్వుకున్న అల్లరి మూకలు.. నలుగురు మృతి

### నుహ్ సహా పలు ప్రాంతాల్లో కర్ఫ్యూ

**ఇయ్యాల్టి న్యూస్, హర్యానా, ఆగస్టు 1:** మణిపూర్ మంటలు చల్లారాయని అనుకునేలోపే.. హర్యానాలో హింస చెలరేగింది. సోమవారం నుహ్ జిల్లాలో రెండు వర్గాల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. ఈ గొడవల్లో నలుగురు చనిపోగా, 30 మందికి పైగా గాయపడ్డారు. దీంతో నుహ్ జిల్లాలో పోలీసులు కర్ఫ్యూ విధించారు. ప్రస్తుతం అక్కడ తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ ఘర్షణల వెనుక కుట్ర కోణం ఉందని



అనుమానిస్తున్నామని రాష్ట్ర మంత్రి అనిల్ విజ్ అనుమానం వ్యక్తం చేశారు. 'బ్రిజ్ మండల్ జలాభిషేక్ యత్ర'ను సోమవారం విశ్వ హిందూ పరిషత్ చేపట్టింది. అయితే గురుగ్రామ్ – అల్వార్ నేషనల్ హైవే వద్దకు యాత్ర చేరుకోగానే ఓ వర్గం యువకులు అడ్డుకున్నారు. దీంతో ఇరువైపులా ఘర్షణ చోటు చేసుకుంది. ఈ గొడవల్లో ఇద్దరు హోంగార్డులు చనిపోయారు. ప్రభుత్వ, ప్రైవేటు వాహనాలకు అల్లరి మూకలు నిప్పుపెట్టాయి. సాయంత్రానికి పలు ప్రాంతాలకు ఈ హింస వ్యాప్తి చెందింది.ఈ ఘటన నేపథ్యంలో నుహ్ లోని నల్హర్ మహదేవ్ మందిర్ లో 2,500 మందికి పైగా చిక్కుకుపోయారు. ఈ గుడిలో ఉన్న వారిని టార్గెట్ చేసుకుని అల్లరి మూకలు రాళ్ల దాడికి దిగాయి. సమీపంలోని కొండపైకి ఎక్కి కాల్పులు జరిపాయి. దీంతో కొన్ని గంటలపాటు లోపల ఉన్న వారు ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని బిక్కుబిక్కుమంటూ గడిపారు. తర్వాత పోలీసులు వారిని కాపాడారు. ఈ ఘటన జరిగిన కొద్దిసేపటికి ఓ వర్గం కట్టడానికి ఆందోళనకారులు నిప్పు పెట్టారు. ఈ ఘటనలకు సంబంధించి 20 మందికిపైగా పోలీసులు అరెస్టు చేశారు. ఘర్షణల్లో ఇప్పటిదాకా నలుగురు చనిపోగా, 30 మందికి పైగా గాయపడ్డారు.

### కావాలనే తెలంగాణ ప్రభుత్వం అడ్డుకుంది..

## రాష్ట్రపతి, స్పీకర్‌కు కిషన్ రెడ్డి లేఖ..

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, ఆగస్టు 1:** తెలంగాణ బీజేపీ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచి కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డి స్పీడు పెంచారు. బాధ్యతలు చేపట్టిన నాటినుంచే.. అధికార పార్టీ బీఆర్ఎస్ తీరును ఎండగడుతూ ప్రజల్లోకి వెళ్తున్నారు. అయితే, మొదటిసారి బాట సింగారంలోని డబుల్ బెడ్రూం ఇళ్లను పరిశీలించేందుకు.. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఛలో బాట సింగారం కార్యక్రమానికి పిలుపునిచ్చిన విషయం తెలిసిందే. తెలంగాణ బీజేపీ జులై 20న చేపట్టిన ఛలో బాట సింగారం కార్యక్రమం అప్పట్లో తీవ్ర ఉద్రిక్తలకు దారితీసింది. ఆరోజు ఉదయం నుంచే పోలీసులు చాలాచోట్ల బీజేపీ నేతలను అదుపులోకి తీసుకున్నారు. ఈ క్రమంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, రఘునందన్ రావు, పలువురు బీజేపీ రాష్ట్ర నేతలతో కలిసి బాటసింగారం వెళ్తుండగా పోలీసులు వారిని అడ్డుకున్నారు. దీంతో కిషన్ రెడ్డి వర్షంలోనే రోడ్డుపై బైటాయించి నిరసన తెలిపారు. అంతేకాకుండా పోలీసుల తీరుపై ఆగ్రహం వ్యక్తంచేశారు. తానొక కేంద్రమంత్రినని.. ఇళ్ల పరిశీలనకు వెళ్తుంటే తనను ఎందుకు ఆపుతున్నారంటూ పోలీసులపై ఫైర్ అయ్యారు. ఈ క్రమంలో బీజేపీ కార్యకర్తలు, పోలీసులకు మధ్య వాగ్వాదం సైతం జరిగింది.అయితే, ఈ ఘటనపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా కు లేఖ రాశారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన (అర్బన్) కింద మంజూరైన ఇళ్ల నిర్మాణాలను సమీక్షించేందుకు




శంషాబాద్ విమానాశ్రయం నుంచి బాటసింగారం బయలుదేరి వెళుతుండగా శంషాబాద్‌లో పోలీసులు అడ్డుకున్నారంటూ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాలకు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి లేఖ రాశారు. పార్లమెంట్ సభ్యుడిగా తన విధులకు తెలంగాణ ప్రభుత్వం అడ్డుకుందని వివరించారు.

## టీ టెట్ 2023 నోటిఫికేషన్ రిలీజ్... ముఖ్యమైన తేదీలు ఇవే...

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్ , ఆగస్టు 1:** తెలంగాణ టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ (టెట్) 2023 నోటిఫికేషన్ ఇయ్యాల మంగళవారం విడుదలైంది. ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ రేపట్నుంచి అంటే రేపటి నుంచి ఆగస్టు 16 వరకు కొనసాగనుంది. ఫీజు చెల్లింపులకు కూడా ఆగస్టు 16వ తేదీనే చివరి తేదీగా నిర్ణయించింది. తెలంగాణ టెట్ పరీక్ష సెప్టెంబర్ 15వ తేదీన రెండు షిఫ్టుల్లో ఆన్‌లైన్ విధానంలో జరుగుతుంది. మొదటి సెషన్‌లో పేపర్ 1 పరీక్ష ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఉంటుంది. పేపర్ 2 పరీక్ష మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పరీక్ష నిర్వహిస్తారు. పరీక్షకు సంబంధించిన హాల్ టికెట్లు సెప్టెంబర్ 9 నుంచి వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంటాయి. ఇక టెట్ పరీక్ష ఫలితాలు సెప్టెంబర్ 27వ తేదీన ప్రకటించనున్నారు. ఈ మేరకు నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు.కాగా బీఈడీ, డీఈడీ ఉత్తీర్ణులై ఉద్యోగాల కోసం ఎదురు చూస్తున్న వారికి 2023-24 విద్యాసంవత్సరానికి టెట్ పరీక్ష నిర్వహించాలని విద్యాశాఖ నిర్ణయించింది. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంగా ఏర్పడిన తర్వాత నాలుగోసారి టెట్ పరీక్ష నిర్వహిస్తున్నారు. 2016, 2017, 2022.. ఇలా మూడు సార్లు సర్కార్ పరీక్ష జరిపింది. ఈ ఏడాది నాలుగోసారి టెట్ నిర్వహణకు ప్రకటన వెలువరించింది. ఆ తర్వాత త్వరలోనే టీచర్స్ రిక్రూట్‌మెంట్ టెస్ట్ (టీఆర్‌టీ) జరపాలని సర్కార్ యోచిస్తోంది. ఉపాధ్యాయ నియామక పరీక్షలో టెట్ వెయిటేజీ ఉంటుంది. అందుకు అభ్యర్థులు పేపర్-1బీ పేపర్-2లో తప్పనిసరిగా అర్హత సాధించాల్సి ఉంటుంది. పేపర్‌ని బట్టి ఇంటర్మీడియట్, బ్యాచిలర్స్ డిగ్రీ, మాస్టర్స్ డిగ్రీలో ఉత్తీర్ణతతోపాటు డీఈడీ/ బీఈడీ/ లాంగ్వేజ్ పండిట్/ యూజీడీపీఈడీ/ డీపీఈడీ/ బీపీఈడీ కోర్సుల్లో ఉత్తీర్ణులై ఉండాలి. ప్రస్తుత విద్యా సంవత్సరం చివరి ఏడాది చదివే విద్యార్థులు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు.





## నష్టాల్లో ముగిసిన మార్కెట్లు

**ఇయ్యాల్టి న్యూస్, బిజినెస్, ఆగస్టు 1:** దేశీయ స్టాక్ మార్కెట్లు ఇయ్యాల నష్టాల్లో ముగిశాయి. ఉదయం ట్రేడింగ్ ప్రారంభమైనప్పటి నుంచి మార్కెట్లు ఒడిదుడుకులను ఎదుర్కొన్నాయి. రియాల్టీ, పీఎస్యూ సూచీలు ఒత్తిడికి గురికావడం మార్కెట్లపై ప్రభావం చూపింది. ఈరోజు ట్రేడింగ్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 68 పాయింట్లు కోల్పోయి 66,459కి పడిపోయింది. నిఫ్టీ 20 పాయింట్ల స్వల్పం నష్టంతో 19,733కి దిగజారింది. ఎన్టీపీసీ (3.07%), టెక్ మహీంద్రా (2.50%), హెచ్సీఎల్ టెక్నాలజీస్ (1.88%), మహీంద్రా అండ్ మహీంద్రా (1.17%), టీసీఎస్ (0.87%). టాప్ లూజర్స్:, వర్ గ్రిడ్ కార్పొరేషన్ (-5.11%), బజాజ్ ఫిన్ సర్వ్ (-1.62%), ఇండస్ ఇండ్ బ్యాంక్ (-1.45%), రిలయన్స్ (-1.38%), స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (-1.35%).

### చంద్రయాన్-3లో మరో కీలక స్టెప్..

## నెక్ట్స్ టార్గెట్ చంద్రుడేనట

**ఇయ్యాల్టి న్యూస్, శ్రీహరి కోట, ఆగస్టు 1:** చంద్రయాన్-3 అంతరిక్ష నౌక మరో కీలక ముందడుగు వేసింది. భూమి చుట్టూ తన కక్ష్యలను పూర్తి చేసి ఇప్పుడు చంద్రుని వైపు వెళుతున్నట్లు భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ఆగస్టు 1 తెల్లవారుజామున తెలిపింది. "చంద్రయాన్-3 భూమి చుట్టూ తన కక్ష్యలను పూర్తి చేసి చంద్రుని వైపు వెళుతుంది. ISTRACలో విజయవంతంగా పెరిజీ-ఫైరింగ్ నిర్వహించి, ఇస్రో అంతరిక్ష నౌకను ట్రాన్స్‌లూనార్ కక్ష్యలోకి ప్రవేశపెట్టింది" అని ఇస్రో ట్వీట్ చేసింది.బెంగళూరులోని ఇస్రో టెలిమెట్రీ ట్రాకింగ్, కమాండ్ నెట్ వర్కింగ్ కేంద్రంలో పెరిజీ-ఫైరింగ్ దశ సక్సెస్ ఫుల్ గా పూర్తయింది. ఇప్పుడు చంద్రయాన్ -3ని ట్రాన్స్ లూనార్ కక్ష్యలోకి ప్రవేశపెట్టిన ఇస్కో.. నెక్ట్స్ స్టాప్ చంద్రుడే అని తెలిపింది. ఆగస్టు 5న చంద్రుడి కక్ష్యలోకి ప్రవేశ పెట్టేందుకు ప్రణాళిక రూపొందించినట్టు ఈ సందర్భంగా ఇస్రో వెల్లడించింది. అనుకున్నవన్నీ సజావుగా సాగితే.. ఆగస్టు 23న చంద్రుడిపై ల్యాండర్ అడుగుపెట్టనుంది.




## భారీగా తగ్గిన సిలిండర్ ధర


**ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ, ఆగస్టు 1:** ఎల్పీజీ సిలిండర్ ధరలను తగ్గిస్తూ అయిల్ కంపెనీలు నిర్ణయం తీసుకున్నాయి. కమర్షియల్? ఎల్‌పీజీ గ్యాస్ సిలిండర్ ధరలు తగ్గించాయి. దీంతో 19 కేజీల కమర్షియల్ ఎల్‌పీజీ సిలిండర్ ధర రూ. 99.75 తగ్గింది. తగ్గిన ధరలు ఆగస్టు 1వ తేదీ నుంచి అమల్లోకి వస్తాయని ఓఎంసీలు ప్రకటించాయి. అయితే డొమెస్టిక్ ఎల్‌పీజీ గ్యాస్ సిలిండర్ ధరలను మాత్రం సంస్థలు తగ్గించలేదు.తాజా మార్పులతో ఢిల్లీలో 19 కేజీల కమర్షియల్ ఎల్‌పీజీ సిలిండర్ ధర రూ. 1,680కి చేరింది. ప్రతీ నెల 1వ తేదీన సిలిండర్ ధరలను ఆయిల్ మార్కెటింగ్ సంస్థలు సవరిస్తుంటాయి. కాగా వాణిజ్య సిలిండర్? ధరలు గత కొన్ని నెలలుగా తగ్గుతూ వస్తున్నాయి. కానీ డొమెస్టిక్ సిలిండర్? ధరలు మాత్రం తగ్గడం లేదు.



## షర్ట్ లేకుండా బీచ్ డే...
### మస్తు ఎంజాయ్ చేస్తున్న అమెరికా అధ్యక్షుడు.. పిక్ వైరల్

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, ఆగస్టు 1:** సూటూ, బూటుతో నిత్యం ఎంతో హుందాగా కనిపించే అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ .. తాజాగా షర్ట్ లేకుండా దర్శనమిచ్చారు. బేస్ బాల్ క్యాప్ , కళ్లకు సన్ గ్లాసెస్ ధరించి హాలీవుడ్ యాక్షన్ హీరోలా కనిపించారు. ఇందుకు సంబంధించిన ఫొటో ప్రస్తుతం ఇంటర్నెట్ ను షేక్ చేసేస్తోంది. 80 ఏళ్ల బైడెన్ డెలావర్ లోని రెహెూబోత్ వద్ద ఉన్న బీచ్ ను సందర్శించారు. ఈ సందర్భంగా కాసేపు బీచ్ లో సరదాగా సమయాన్ని గడిపారు. తన బిజీ షెడ్యూల్ ను పక్కన పెట్టి.. షర్ట్ లేకుండా బీచ్ లో ఎంజాయ్ చేశారు. అక్కడే ఉన్న ఓ జర్నలిస్ట్ అధ్యక్షుడి ఫొటోలను క్యాప్చర్ చేసి సోషల్ మీడియాలో పోస్టు చేశారు. 'రెహెూబోత్ బీచ్ లో ప్రెసిడెంట్ అద్భుతమైన బీచ్ డేను ఆస్వాదిస్తున్నారు' అంటూ ఫొటోకు క్యాప్షన్ ఇచ్చారు. ప్రస్తుతం ఈ పిక్ తెగ వైరల్ అవుతోంది.

కాగా, దేశాధినేతలు ఇలా డిఫరెంట్ లుక్ లో కనిపించడం కొత్తేమీ కాదు. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ కూడా 2009లో బీచ్ లో హార్స్ రైడ్ కు వెళ్లారు. ఆ సమయంలో పుతిన్ కూడా ఇలానే షర్ట్ లేకుండా కండలు తిరిగిన శరీరంతో దర్శనమిచ్చి అందరినీ ఆశ్చర్యానికి గురి చేశారు. ఆ తర్వాత అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సైతం.. ఇలాంటి ఫొటోనే ఒకటి షేర్ చేశారు. అయితే అది మార్ఫింగ్ ఫొటో. తాను అందరి కంటే బలవంతుడిని అని చెప్పేలా.. హాలీవుడ్ సూపర్ స్టార్ సిల్వెస్టర్ స్టాలిన్ బాడీకి తన తలను తగిలించిన ఫొటోను ఆయనే స్వయంగా సోషల్ మీడియాలో షేర్ చేశారు. అప్పట్లో ఆ ఫొటో ఓ సెన్సేషన్ అయ్యింది.



## వామ్మో.. కిచిడీ కోసం..
# పొట్టు పొట్టు కొట్టుకున్న టీచర్, వంట మనిషి..

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, ఆగస్టు 1:** మహారాష్ట్రలో షాకింగ్ ఘటన చోటు చేసుకుంది. కిచిడీ విషయం చోటు చేసుకున్న వివాదం కొట్టుకునే వరకు వెళ్లింది. టీచర్, వంట మనిషి జుట్లు పట్టుకుని మరీ దారుణంగా కొట్టుకున్నారు. ఇద్దరూ పొట్టు పొట్టు తన్నుకున్నారు. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారింది.బీడ్ మండలం ధరూర్ తాలూకాలోని జోడ్ హింగానీ జిల్లా పరిషత్ పాఠశాలలో షాకింగ్ ఘటన జరిగింది. స్కూల్ టీచర్, వంట మనిషి ఘర్షణ పడ్డారు. పిల్లల కోసం వండే కిచిడీ వీరి మధ్య చిచ్చు రాజేసింది. కిచిడీ నాణ్యంగా లేదని ఆరోపిస్తూ వంట మనిషితో టీచర్ వాదించింది. అంతే కాకుండా స్కూల్ ఆవరణలో వంటమనిషి భర్త షాప్ పెట్టడాన్ని టీచర్ ప్రశ్నించింది. ఈ విషయంలో వంట మనిషి కూడా రెచ్చిపోయింది. నువ్వెవరు నన్ను అడగటానికి అంటూ టీచర్ తో గొడవకు దిగింది. ఇద్దరి మధ్య వాగ్వాదం ఘర్షణకు దారితీసింది. అంతే, ఇద్దరూ కొట్టుకున్నారు. ఒకరి జుట్టు మరొకరు పట్టుకుని పొట్టు పొట్టు తన్నుకున్నారు. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.జోడ్ హింగాని జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో 1 నుంచి 4వ తరగతి వరకు 60 మంది విద్యార్థులు చదువుతున్నారు. కాగా, పిల్లలకు పెట్టే కిచిడీ విషయంలో నిత్యం ఫిర్యాదులు వస్తున్నాయి. కిచిడీ నాణ్యంగా లేదని పిల్లలు టీచర్ దృష్టికి తీసుకెళ్లారు. దాంతో విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలని ఉపాధ్యాయురాలు వంట మనిషిని కోరింది. కిచిడీ ఎందుకు నాణ్యంగా ఉండటం లేదని ప్రశ్నించింది. అంతే, ఒక్కసారిగా వివాదం రాజుకుంది. నువ్వెవరు? నన్ను అడగటానికి అంటూ వంట మనిషి రెచ్చిపోయింది. టీచర్ పై దాడికి దిగింది.స్కూల్ ఆవరణలోనే పిల్లల ముందే వారిలా కొట్టుకోవడం అందరినీ షాక్ కి గురి చేసింది. టీచర్, వంట



మనిషి జట్లు పట్టుకుని కొట్టుకోవడాన్ని చూసి పిల్లలు భయపడిపోయారు. ఇంతలో అక్కడే ఉన్న మహిళలు అతి కష్టం మీద వారిద్దరినీ విడదీశారు. ఇద్దరికీ సర్ది చెప్పి అక్కడి నుంచి తీసుకెళ్లిపోయారు. కాగా.. అది స్కూల్ అన్న సంగతిని, అక్కడ పిల్లలున్నారు అనే విషయాన్ని మర్చిపోయి ఇద్దరూ ఇలా దిగజారిపోవడాన్ని స్థానికులు తప్పుపడుతున్నారు.

## దిగుబిడ్డ నీ సంగతి చెప్తా.. పాపం ఎద్దు దెబ్బకు 2 గంటలు చెట్టుపైనే ?

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, ఆగస్టు 1:** విచ్చలవిడిగా సంచరించే జంతువుల వల్ల ఉత్తరప్రదేశ్‌లోని రైతులు చాలా నష్టపోవాల్సి వస్తోంది. అయితే గోశాలలో జంతువులను బహిరంగ ప్రదేశంలో ఉంచరాదని ప్రభుత్వం నుంచి స్పష్టమైన ఆదేశాలు అందాయి. అయినప్పటికీ అనేక ఆవులు, ఎద్దులు వీధుల వెంబడి ఇప్పటికీ స్వేచ్ఛగా తిరుగుతున్నాయి. ఎద్దు ఎవరూ లేరు. అటువంటి పరిస్థితిలో అతను తన ప్రాణాలను కాపాడుకోవడానికి చెట్టు ఎక్కవలసి వచ్చింది. సుమారు రెండు గంటల పాటు రైతు చెట్టుపైనే కూర్చుని ఉండిపోవాల్సి వచ్చింది. బల్లియా జిల్లా రాస్డా తహసీల్‌కు చెందిన సాప్రా పాండేపూర్‌లో ఈ సంఘటన జరిగింది. గ్రామానికి చెందిన రఘునందన్ సాయంత్రం తన పొలం నుండి తిరిగి వస్తున్నాడు. అప్పుడు ఒక



భయంతో ఓ రైతు గంటల తరబడి చెట్టుపైనే కూర్చుని ప్రాణాలు రక్షించుకోవాల్సిన పరిస్థితి ఎదురైంది. ఈ సంఘటన ఉత్తరప్రదేశ్‌లోని బల్లియా నుంచి వెలుగులోకి వచ్చింది. దీనికి సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది. వైరల్ అవుతున్న వీడియోలో.. ఒక రైతు చెట్టుపై ఎక్కి కూర్చున్నట్లు క్లియర్‌గా కనిపిస్తుంది. అక్కడ ఎద్దు అతడిని కోపంగా చూస్తోంది. మనిషి చెట్టెక్కి కూర్చుని ఉన్నాడు. అతని చుట్టు పక్కల కూడా ఎద్దు వారిని వెంబడించడం ప్రారంభించింది. ప్రాణాలను కాపాడుకోవడానికి దగ్గరలో ఉన్న ఒక ఎండిపోయిన చెట్టు ఎక్కి అక్కడి నుంచి కాపాడమంటూ అరవటం మొదలుపెట్టాడు. ఎద్దు కూడా అక్కడే ఆగింది%ౠ% పోట్ల గిత్తలా అతడి పైకి కాళ్లు దువ్వుతూ భయపెడుతోంది. ఎట్టకేలకు రైతు అరుపులు విన్ని స్థానిక గ్రామస్తులు, రైతులు తరలి వచ్చి ఎద్దును తరిమికొట్టి రైతు ప్రాణాలను కాపాడారు.

## అవిశ్వాస తీర్మానం... ఈనెల 8న చర్చ..

**ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ , ఆగస్టు 1: విపక్షాలు ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం పై వచ్చే వారం పార్లమెంట్‌లో చర్చ జరనున్నది. మణిపూర్ అంశంపై ప్రధాని మోదీ ఉభయసభల్లో ప్రకటన చేయడం లేదని, అందుకే కేంద్ర సర్కార్‌పై అవిశ్వాసాన్ని ప్రవేశపెడుతున్నట్లు విపక్షాలు పేర్కొన్న విషయం తెలిసిందే. లోక్‌సభలో ఎంపీ గౌరవ్ గగోయ్ ప్రవేశపెట్టిన తీర్మానాన్ని స్పీకర్ బిర్లా ఆమోదించారు. అయితే ఆ అంశంపై లోక్‌సభలో ఆగస్టు 8వ తేదీన చర్చ జరిగే అవకాశాలు ఉన్నట్లు అధికారుల ద్వారా తెలుస్తోంది. ఆ చర్చకు ఆగస్టు 10వ తేదీన ప్రధాని మోదీ సమాధానం ఇస్తారన్నారు.జూలై 20వ తేదీన పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ప్రారంభమైన నాటి నుంచి రోజు ఉభయసభలు మణిపూర్ అంశం విషయంలో వాయిదా పడుతూనే ఉన్నాయి. ఇవాళ తొమ్మిదో రోజు కూడా సభాకార్యక్రమాలు జరగలేదు.**



**అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టిన ఎంపీ గౌరవ్ గగోయ్ నోటీసుపై 50 మంది సభ్యులు సంతకం చేశారు. లోక్‌సభలో 543 మంది సభ్యులు ఉన్నారు. ప్రస్తుతం ఎన్డీఏ బలం 331. విపక్ష కూటమి ఇండియా బలం 144 మంది. అయితే ఈ తీర్మానాన్ని విపక్షం నెగ్గడం కుదరదు. కానీ మణిపూర్ అంశంపై ప్రధాని మోదీ మాట్లాడే విధంగా చేస్తుందని విపక్షాలు భావిస్తున్నాయి.**

## ఎవ్వడైనా వదలొద్దు..
### యూపీ సీఎం యోగి కీలక ఆదేశాలు..


**ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ, ఆగస్టు 1:** శాంతి భద్రతల విషయంలో వెనక్కి తగ్గే పనేలేదని.. కఠినంగా వ్యవహరించాలని ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ మరోసారి అధికారులను ఆదేశించారు. సీఎం యోగి ఆదిత్యనాథ్ సోమవారం ఉదయం గోరఖ్‌నాథ్ ఆలయంలో 'జనతా దర్శన్'



నిర్వహించారు. ఈ సందర్భంగా తమ గోడును చెప్పుకునేందుకు వచ్చిన ప్రజలను కలిసి.. వారి సమస్యలను విన్నారు. ఈ సందర్భంగా యోగి ఆదిత్యనాథ్ మాట్లాడుతూ.. ఒకరి భూమిని ఆక్రమించుకున్న వారిని, బలహీనులను నాశనం చేసేవారిని ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టబోమని, వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని యోగి ఆదిత్యనాథ్ అధికారులను మరోసారి ఆదేశించారు. ప్రభుత్వం ఎవరికీ అన్యాయం చేయదని.. అన్యాయం చేసేవారిని వదిలిపెట్టదని.. ప్రతి వ్యక్తి జీవితంలో ఆనందాన్ని తీసుకురావాలని నిశ్చయించుకుందని యోగి తెలిపారు.గోరఖ్‌నాథ్ ఆలయంలో సీఎం యోగి దాదాపు 400 మందిని కలిసి వారి సమస్యలను విని.. అధికారులకు పలు సూచనలు చేశారు.

## వీడికి పిచ్చి ముదిరింది.. రీల్స్ కోసం ఇంత రిస్క్ అవసరమారా బై.. నెటిజన్ల ఫైర్..

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, ఆగస్టు 1:** సోషల్ మీడియా రీల్స్, లైక్‌ల కోసం ప్రజలు అన్ని రకాల ట్రిక్స్‌ని అవలంబిస్తారు. కొందరు రైలు పట్టాలపై విన్యాసాలు చేస్తే, కొందరు బైక్‌లతో ఘోరమైన స్టంట్స్ చేస్తారు. ఇప్పుడు అమ్రోహాకు చెందిన ఒక వ్యక్తి పెట్రోల్ పంపు వద్ద తన బైక్‌పై పెట్రోల్ పోసుకుంటున్న వీడియో వైరల్ అవుతోంది. ఇప్పుడు ఈ వ్యవహారంపై పోలీసులు సీరియస్ యాక్షన్‌కు సిద్ధమయ్యారు. పెట్రోలు పంపు వద్ద ఓ వ్యక్తి తన బైకులో పెట్రోల నింపుతున్నట్లు వైరల్ అవుతున్న వీడియో ఇది.



బైక్ ట్యాంక్ నిండిపోయి పెట్రోల్ పొంగిపొర్లుతుంది. అయినప్పటికీ అతడు పెట్రోల్ పంప్ ఆఫ్ చేయలేదు.. కంటీన్యూగా పెట్రోల్ పడుతూనే ఉన్నాడు. బైక్ ట్యాంక్ నిండిపోవటం గమనించి పెట్రోల్‌తో ఏకంగా బైక్ కడిగేశాడు. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో బాగా వైరల్ అవుతోంది.ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో, ప్రజలు అమ్రోహా పోలీసులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పోలీసులు కూడా ఈ విషయంపై సీరియస్ అయ్యారు. ఇలాంటి అనేక వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయినప్పటికీ, పంపులోనే పెట్రోల్ వృధా చేసినందుకు చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## ఆజాద్ పూర్ మండీని సందర్శించిన రాహుల్..
# కూరగాయల ధరల గురించి ఆరా..

**ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ, ఆగస్టు 1:** 'మోదీ ఇంటి పేరు' విషయంలో ఎన్ని ఎదురుదెబ్బలు తగులుతున్నప్పటికీ కాంగ్రెస్ అగ్రనేత, మాజీ ఎంపీ రాహుల్ గాంధీ ప్రజలతో మమేకమవుతూ ముందుకుసాగుతున్నారు. వారి కష్టాలు, సమస్యలు తెలుసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో మంగళవారం ఉదయం ఢిల్లీ లోని ఆజాద్ పూర్ మండీ ని ఆకస్మికంగా సందర్శించారు.తెల్లవారు జామున 4 గంటల ప్రాంతంలో అక్కడికి చేరుకున్న రాహుల్.. మండీలో కలియతిరిగారు. అక్కడి కూరగాయలు , పండ్ల వ్యాపారులు, విక్రయదారులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ప్రస్తుతం మార్కెట్ లో పండ్లు, కూరగాయల ధరలు ఎలా ఉన్నాయో వారిని అడిగి తెలుసుకున్నారు.రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రలో అన్ని వర్గాల ప్రజలతో మాట్లాడిన విషయం తెలిసిందే. అదే పంథాను ఆయన ఇప్పటికీ కొనసాగిస్తున్నారు. ఇటీవలే ట్రక్కు డ్రైవర్ల సమస్యలు తెలుసుకునేందుకు హర్యానాలో లారీ ఎక్కిన ఆయన వంద కిలోమీటర్ల వరకు అందులో ప్రయాణించారు. మధ్యలో ధాబాలో టీ తాగుతూ డ్రైవర్లతో మాట్లాడారు. అదేవిధంగా గత నెలలో ఢిల్లీలోని బైక్ మెకానిక్ వర్క్‌షాపుకు వెళ్లి.. పానా పట్టి బైక్‌ను ఎలా రిపేర్ చేయాలో మెకానిక్‌లను అడిగి తెలుసుకున్నారు. ఆ తర్వాత హర్యానాలోని సోనీపట్ సమీపంలో ఉన్న మదీనా గ్రామ శివారుల్లోని పొలాల్లో పనిచేసుకుంటున్న రైతులను



కలిశారు. ప్యాంటును మోకాళ్లవరకు మడిచి పొలంలోకి దిగారు. అక్కడ వరినాటుతున్న రైతులతో ఆప్యాయంగా మాట్లాడారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వారితో కలిసి వరి నాట్లు వేశారు. ట్రాక్టర్ ఎక్కి దుక్కిదున్నారు. ఇప్పుడు కూరగాయలు, పండ్ల విక్రయదారులు, వ్యాపారులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు.

## ప్రధాని మోదీకి ప్రతిష్టాత్మక పురస్కారం..
# వేదికపై ఆసక్తికర ఘటన..

**ఇయ్యాల్టి న్యూస్, పూణె, ఆగస్టు 1: రాజకీయాల్లో శాశ్వాత శత్రువులు.. శాశ్వత మిత్రులు ఎవరు ఉండరు.. ఈవిషయం మరోసారి రుజువయ్యింది. ప్రధాని మోడీకి పుణేలో లోకమాన్య బాలగంగాధర్ తిలక్ అవార్డు ప్రధానోత్సవం సందర్భంగా ఆసక్తికరమైన సన్నివేశం కన్పించింది. ఈ కార్యక్రమానికి ఎన్సీపీ అధినేత శరద్ పవార్ కూడా హాజరయ్యారు. దీంతో ఇండియా కూటమిలో ఉన్న శరదపవార్ .. ఎన్డీఏ కూటమికి దగ్గరవుతున్నారా..? అన్న అనుమానాలు కూడా కలుగుతున్నాయి. అయితే, ఇది రాజకీయ కార్యక్రమం కాదని.. దీన్ని ఆ కోణంలో చూడాల్సిన అవసరం లేదని పలువురు పేర్కొంటున్నారు. ఏడేళ్ల తరువాత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎన్‌సిపి) అధినేత శరద్ పవార్ ఒకే వేదికపై కన్పించారు. ఈ సందర్భంగా వేదికపై ఇద్దరు నేతలు అప్యాయంగా పలుకరించుకున్నారు. అయితే, ఈ కార్యక్రమానికి హాజరవుతున్నట్టు ముందే ప్రకటించారు శరద్‌పవార్. మహారాష్ట్ర సీఎం షిండే, డిప్యూటీ సీఎం అజిత్‌పవార్ కూడా లోకమాన్య తిలక్ అవార్డు ప్రధానోత్సవ**



**కార్యక్రమానికి హాజరయ్యారు. మహారాష్ట్రలో మహా వికాస్ అఘాడి కూటమికి రూపకల్పన చేసిన శరద్‌పవార్‌కు అజిత్‌పవార్ షాకిచ్చి.. బీజేపీతో ఆయన జతకట్టిన విషయం తెలిసిందే. ఆ తర్వాత ఆయన డిప్యూటీ సీఎంగా ప్రమాణస్వీకారం చేశారు.లోకమాన్య తిలక్ జాతీయ అవార్డుతో సత్కరించడంపై ప్రధాని మోదీ మాట్లాడుతూ ఇది మరపురాని క్షణమంటూ పేర్కొన్నారు. ఈ ప్రైజ్ మనీని నమామి గంగే ప్రాజెక్టుకు విరాళంగా ఇవ్వాలని నిర్ణయించుకున్నాను. దేశంలోని 140 కోట్ల మంది ప్రజలకు ఈ అవార్డును అంకితం చేయాలనుకుంటున్నానని తెలిపారు. భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమంలో లోకమాన్య తిలక్ పాత్ర.. సహకారం ఎప్పటికీ ఆదర్శమని ప్రధానమంత్రి పేర్కొన్నారు.**

## వీళ్ళు స్కూల్ పిల్లలు కాదు ఫాల్తుగాళ్లు .. మంచినీళ్ల బాటిల్‌లో మూత్రం పోసి...?.


**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, ఆగస్టు 1:** ఒకప్పుడు స్కూల్ పిల్లలు ఎంతో క్రమశిక్షణగా ఉండేవారు. కానీ ఇప్పుడా పరిస్థితులు లేవనే చెప్పాలి. ఎందుకంటే రాజస్తాన్‌లోని ఓ స్కూల్లో మగ విద్యార్థులుచేసిన పని వింటే వీళ్లు పిల్లు కాదు పోకిరీగాళ్లు అనేలా ఉంది. తోటి విద్యార్థిని నానా రకాలుగా ఏడిపించటమేకాకుండా..ఆమె తాగే వాటర్ బాటిల్లో మూత్రం పోశారు. అది తెలియని సదరు విద్యార్థిని ఆ నీళ్లు తాగింది. దుర్వాసన రావటంతో తనను ఏడిపించే అబ్బాయిలే ఇలా చేసి ఉంటారని హెడ్ మాస్టారుకు ఫిర్యాదు చేసింది. కానీ పిలిచి విషయం తెలుసుకుని మందలించాల్సిన ప్రధాన ఉపాధ్యాయుడు కూడా పట్టించుకోకపోవటంతో పాపం ఆ బాలికకు ఏం చేయాలో తెలియలేదు. భిల్వారా జిల్లా లుహారియా గ్రామంలోని గవర్నమెంట్ స్కూల్లో జరిగిన ఈ ఘటన చదువుకునే పిల్లలు ఈ వయస్సులోనే ఇలాంటి పోకిరి పనులు చేస్తే వారు ఇక భవిష్యత్తులో ఇంకెలా మారతారో అనే ఆందోళన కలుగుతోంది. గత శుక్రవారం (జులై,2023) తోటి విద్యార్థిని మంచినీళ్ల బాటిల్‌లో మూత్రం పోశారు. ఇది తెలియని బాలిక ఆ నీళ్లు తాగింది. దుర్వాసన రాగా ప్రధానోపాధ్యాయుడికి ఫిర్యాదు చేసింది. తన పుస్తకాల బ్యాగులో ప్రేమ లేఖ కూడా పెట్టారని తెలిపింది. కానీ ఆయన అదేమీ పట్టించుకోలేదు. దీంతో పాపం ఆబాలిక ఏడుస్తు ఇంటికెళ్లి కుటుంబసభ్యులకు తెలిపింది. దీంతో వారు ఆగ్రహంగా స్కూల్ కొచ్చి ప్రధానోపాధ్యాయుడ్ని ప్రశ్నించినా అదే నిర్లక్ష్యం.



దీంతో వారు తహశీల్దారు, పోలీసులకు ఫిర్యాదు చేశారు. అనంతరం గ్రామస్తులు ప్రధానోపాధ్యాయుడు ఇంటికి వెళ్లి తాళం వేశారు. దీంతో అక్కడ ఉద్రిక్తత నెలకొనటంలో పోలీసులు రంగంలోకి దిగారు. బాలిక ఇచ్చిన ఫిర్యాదుపై స్పందిస్తామని విద్యార్థులను పిలిచి విచారిస్తామని ఏఎస్పీ ఘనశ్యామ్ శర్మ వెల్లడించారు.

## అమెరికాలో మళ్లీ కరోనా పంజా.. మరో వేవ్‌కు సంకేతం!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, ఆగస్టు 1:** అమెరికాలో కొవిడ్–19 కేసులు మళ్లీ పెరుగుతున్నాయి. కరోనాతో బాధపడుతూ జూలై రెండో వారంలో 7,100 మంది దవాఖానల్లో చేరారు. అంతకుముందు వారం ఈ సంఖ్య 6,444గా ఉన్నది. గత ఏడాది డిసెంబర్‌తో పోలిస్తే కేసుల సంఖ్య పది శాతం పెరిగింది. కరోనా మరోవేవ్‌కు ఇది సంకేతం కావొచ్చని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఆరేడు నెలలుగా తగ్గుముఖం పట్టిన కొవిడ్ కేసులు, మళ్లీ క్రమంగా విజృంభిస్తున్నట్లు అట్లాంటాలోని వ్యాధి నియంత్రణ, నివారణ కేంద్రం (సీడీసీ) కొవిడ్ మేనేజర్ డా.బ్రెండన్ జాక్సన్ తెలిపారు. గత ఏడాది జూలైలో వారానికి సుమారు 44 వేల మంది దవాఖానల పాలయ్యారు.



ఇయ్యాల్టి NEWS
Local 2 GlobaL
https://epaper.eyyaltynews.com/

## రామ్ - బోయపాటి మూవీ...

### ఫస్ట్ సింగిల్ వచ్చేది అప్పుడే!

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, ఆగస్టు1:** రామ్ కథానాయయకుడిగా బోయపాటి శ్రీను దర్శకత్వంలో రూపొందిస్తున్న పాన్ ఇండియా చిత్రం 'స్కంద'. శ్రీనివాస సిల్వర్ స్క్రీన్ పతాకంపై శ్రీనివాస చిట్టూరి నిర్మిస్తున్నారు. శ్రీలీల కథానాయిక. సెప్టెంబర్ 15న విడుదలకానుంది. మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఆ సినిమాలో 'నీ చుట్టు నీ చుట్టు' అనే తొలి గీతాన్ని ఈ నెల 3న విడుదల చేయబోతున్నారు. ఈ సందర్భంగా కొత్త పోస్టర్‌ను విడుదల చేశారు. 'యాక్షన్, ఎమోషన్స్ ప్రధానంగా సాగే చిత్రమిది. పోరాట ఘట్టాలు ప్రధానాకర్షణగా నిలుస్తాయి. రామ్ పాత్ర కొత్త పంథాలో ఉంటుంది' అని చిత్రబృందం పేర్కొంది. ఈ చిత్రానికి కెమెరా: సంతోష్ డిటాకే, సంగీతం: తమన్, రచన-దర్శకత్వం: బోయపాటి శ్రీను.








## బ్లాక్ డ్రెస్‌లో భలేగా.. 'స్పై' భామ ఐశ్వర్య మీనన్ లేటెస్ట్ పిక్స్..

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, ఆగస్టు 1:** ఐశ్వర్య మీనన్ ఇటీవలే తెలుగులో స్పై సినిమాతో మెప్పించింది. తాజాగా ఇలా బ్లాక్ డ్రెస్ లో క్యూట్ చూపులతో ఫోటోలు పోస్ట్ చేసింది.

## జిమ్‌లో జిగేలుమన్న సామ్.. పిల్లితో ఆటలాడుతూ ఇలా..



**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, ఆగస్టు 1:** సమంత ఫ్యాన్స్‌లో నిరాశలో నిండిపోయింది.. సినిమాలకు గ్యాప్ ఇస్తున్నా అని అనౌన్స్ చేసిన దగ్గర నుంచి అమ్మడి అభిమానులంతా డల్ అయిపోయారు డీలాపడ్డారు. ప్రస్తుతం చేస్తున్న ఖుషి సినిమా షూటింగ్ కంప్లీట్ చేసి సినిమాలకు టాటా చెప్పారు సామ్. ఓ లాంగ్ గ్యాప్ తీసుకొని ఆరోగ్యం పైన జీవితం పైన దృష్టి పెట్టాలనుకుంటున్నా.. అని అనౌన్స్ చేసింది సామ్. అలా అనౌన్స్ చేసిన వెంటనే లగేజ్ దర్దుకొని విమానమెక్కేసింది. కావాల్సినంత టైం దొరకడంతో లైఫ్‌ను మరో యాంగిల్ నుంచి చూస్తుంది. నిన్న మొన్నటి వరకు లైట్స్, కెమెరా , యాక్షన్ అనే సౌండ్స్ మధ్య గడిపిన సామ్. ఇప్పుడు ప్రకృతిని ఆస్వాదిస్తూ.. పచ్చిక బైళ్ళలో పరుగులు పెడుతోంది. ఆటో ఇమ్యూనిటీ బిల్డ్ కోసం సామ్ బాలిలోవెళ్ళింది. సినిమాలకు గ్యాప్ ఇచ్చిన సామ్ సోషల్ మీడియాలో మాత్రం గ్యాప్ లేకుండా గడిపేస్తుంది. తాను చేసే ప్రతి పనిని అభిమానులతో పంచుకుంటూనే ఉంది.ఎక్కడ ఉన్నా.. ఏం చేసిన తన అభిమానులతో పంచుకుంటూ ఫ్యాన్స్‌లో ఆనందాన్ని నింపుతుంది. ఈ మద్యే బాలి లో కోతులతో ఫోటోలు దిగి షేర్ చేసింది సామ్. అలాగే తన స్నేహితులతో కలిసి ప్రకృతిలో ఓ పక్షిలా విహరిస్తూ ఎంజాయ్ చేసింది. ఆ ఫోటోలను, వీడియోలను ఇన్‌స్టాలో షేర్ చేయగా.. అవి చూసి సామ్ ఫ్యాన్స్ ..ఇదే కదా నీ నుంచి మేము కోరుకునేది. నువ్వు ఇలా ఎప్పుడూ నవ్వుతూ సంతోషంగా ఉండాలి అంటూ కామెంట్స్ చేస్తున్నారు.ఈ క్రమంలోనే తాజాగా మరో ఫోటో వైరల్ అవుతుంది. సామ్ మాయోసైటిస్‌కు చికిత్స తీసుకొని ఇండియాకు తిరిగి వచ్చింది. వచ్చిన వెంటనే జిమ్‌లో కసరత్తులు కూడా మొదలు పెట్టేసింది. జిమ్‌లో తన పిల్లితో అదలాడుతూ కనిపించింది సామ్. తన పెంపుడు పిల్లి గెలాటో తో ఫోటోలకు ఫోజులిచ్చింది. ఈ ఫోటోలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. సామ్ లేటెస్ట్ ఫోటోల పై నెటిజన్స్ రకరకాల కామెంట్స్ చేస్తున్నారు. ఇక ఈ అమ్మడు నటించిన ఖుషి సినిమా సెప్టెంబర్ 1న విడుదల కానుంది.

## 'బ్రో' కథను ఇంకా 10 భాషల్లో చేస్తాను: సముద్రఖని



### తమిళంలో సక్సెస్ అయిన 'వినోదయా సితం' తెలుగులో హిట్ కొట్టిన 'బ్రో' సినిమా నెక్ట్ హిందీలో రీమేక్ చేస్తానన్న సముద్రఖని

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, ఆగస్టు 1:** సముద్రఖని దర్శకత్వంలో తమిళంలో రూపొందిన 'వినోదయా సితం' భారీ విజయాన్ని సాధించింది. అదే కథను ఆయన తెలుగులో 'బ్రో' టైటిల్ తో తెరకెక్కించారు. పవన్ - సాయితేజ్ చేసిన ఈ సినిమా, తొలిరోజునే హిట్ టాక్ తెచ్చుకుంది. ఈ నేపథ్యంలో తాజాగా ఓ టీవీకి ఇచ్చిన ఇంటర్వ్యూలో సముద్రఖని మాట్లాడారు. "మరణం ఎవరికైనా తప్పదు .. కానీ అది ఎవరికీ కూడా తాను ఎప్పుడు వచ్చేది చెప్పదు. నిజానికి అది పక్కనే ఉంటూ ఎప్పటికప్పుడు మనకి సమయాన్ని గుర్తుచేస్తూ ఉంటే, ఒక ప్లాన్ ప్రకారం అన్నీ సెట్ చేసుకుంటూ వెళ్లొచ్చు. 'బ్రో' సినిమాలో ఈ పాయింట్ ను టచ్ చేయడం జరిగింది. అందరికీ తెలిసినదే అయినా ఈ పాయింట్ కనెక్ట్ అయింది" అని అన్నారు. "ఈ సినిమాను నేను 12 భాషల్లో తెరకెక్కించాలని అనుకున్నాను. ఆల్రెడీ తెలుగు .. తమిళ భాషల్లో చేశాను. ఇంకా 10 భాషల్లో చేయవలసి ఉంది. నెక్స్ట్ హిందీలో ఈ సినిమాను రీమేక్ చేయాలనుకుంటున్నాను. అందుకు సంబంధించిన సన్నాహాలు జరుగుతున్నాయి. ప్రతి భాషలోను .. అక్కడి స్టార్స్ తో .. అక్కడి బడ్జెట్ కి తగినట్టుగానే ఈ సినిమా చేస్తాను" అంటూ చెప్పుకొచ్చారు.



## గ్రీస్ వెకేషన్‌లో ప్రగ్య జైస్వాల్.. మస్తుగ ఎంజాయ్ చేస్తూ ఫోటోస్ షేర్

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, ఆగస్టు 1:** హీరోయిన్ ప్రగ్య జైస్వాల్ తాజాగా గ్రీస్ వెకేషన్ లో మస్తుగ ఎంజాయ్ చేస్తోంది. అక్కడి పురాతన కట్టడాల వద్ద ఫోటోలు దిగి సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది.

## చూసి ముర్వాలె.....



## సోషల్ మీడియాని హీటెక్కిస్తున్న అందాల భామలు..


**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, ఆగస్టు 1:** వెండితెర ముద్దుగుమ్మలు సినిమాలతో ఆడియన్స్ ఫాలోయింగ్ ని సంపాదించుకోవడం కాదు, సోషల్ మీడియాతో అంతకుమించి ఫేమ్ ని పొందుతున్నారు. ఇక సోషల్ మీడియాలో ఫుల్ యాక్టీవ్ గా ఉండే టాలీవుడ్ యాక్ట్రెస్ అండ్ యాంకర్ అనసూయ .. ఫారిన్ వెకేషన్ ని ఎంజాయ్ చేస్తుంది. స్పై భామ ఐశ్వర్య మీనన్ బ్లాక్ డ్రెస్ లో సోయగాలు పోతూ ఫోటోలకు ఫోజులిచ్చి అదరగొడుతుంది. ఇక విమల రామన్ షర్ట్ బటన్ తీసి మరి ఫోటోలకు ఫోజులిచ్చి ఆకట్టుకునే ప్రయత్నం చేస్తుంది.

## 500 కోట్ల బడ్జెట్ మూవీ అయినా సరే నేను చేయను.. క్రేజీ కామెంట్స్ చేసిన మాళవిక మోహన్



**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, ఆగస్టు 1:** మోడలింగ్ నుంచి సినిమా ఇండస్ట్రీకి చాలా మంది ముద్దుగుమ్మలు వచ్చిన విషయం తెలిసిందే. అలా వచ్చిన వారిలో మాళవిక మోహన్ ఒకరు. మాళవిక మోహన్ తెలుగు ప్రేక్షకులకు సుపరిచితురాలే.. తలపతి విజయ్ నటించిన తెలుగు, తమిళ్ లో రిలీజ్ అయిన మాస్టర్ సినిమా ద్వారా తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయ్యింది ఈ భామ. అంతకు ముందు మలయాళంలో పలు సినిమాల్లో నటించింది మాళవిక. దుల్కర్ సల్మాన్ హీరోగా నటించిన పట్టం బోల అనే సినిమాతో హీరోయిన్ గా ఎంట్రీ ఇచ్చింది మాళవిక మోహన్. ఆతర్వాత వరుసగా అక్కడ సినిమాలు చేసింది. ఈ క్రమంలోనే తమిళ్ లోనూ అవకాశాలు అందుకుంది. ఇక ఇప్పుడు తెలుగులోనూ సినిమాలు చేస్తోంది. త్వరలోనే ఈ అమ్మడు తెలుగులోకి అడుగుపెట్టనుంది తెలుస్తోంది.ఇక సోషల్ మీడియాలో మాళవికాకు విపరీతమైన ఫాలోయింగ్ ఉంది. ఈ అమ్మడు ఫోటోలకు ఫిదా కానీ కుర్రాడు ఉండడు. నిత్యం హాట్ హాట్ ఫోటోలతో అభిమానులను ఆకట్టుకుంటూ ఉంటుంది ఈ చిన్నది. అందాల ఆరబోతల ఏమాత్రం మొహమాటపడకుండా ఈ చిన్నది షేర్ చేసే ఫోటోలు కుర్రకారు మతిపోగోడుతుంటాయి.ఇన్ స్టాగ్రామ్ లో ఈ చిన్నదానికి 4 మిలియన్ కు పైగా ఫాలోవర్స్ ఉన్నారు.ఇదిలా ఉంటే ఇప్పుడు ఈ చిన్నది చేసిన కామెంట్స్ వైరల్ అవుతున్నాయి. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న మాళవిక క్రేజీ కామెంట్స్ చేసింది. నటనకు ప్రాధాన్యత ఉన్న సినిమాలను చేయాలనుకుంటున్నాను. నా పాత్రకు స్కోప్ లేకపోతే అది 500 కోట్ల భారీ బడ్జెట్ మూవీ అయినా సరే నటించను అని తెలిపింది మాళవిక. అలాంటి సినిమాల్లో నటించిన అవి సూపర్ హిట్ అవుతాయి కానీ తనకు గుర్తింపు ఉండదని తెలిపింది మాళవికమోహన్.

## ఫిల్మ్ ఇనిస్టిట్యూట్స్ పై ఆర్జీవీ హాట్ కామెంట్స్.. అవన్నీ వేస్టంట...?




**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, ఆగస్టు 1:** సెన్సేషనల్ డైరెక్టర్ ఆర్జీవీ ఇటీవల కొత్త ఆఫీస్ కట్టాను అంటూ 'ఆర్జీవీ డెన్' వీడియోలు తీసి యూట్యూబ్ లో పోస్ట్ చేయడంతో ఆ ఆఫీస్ చూసి అందరూ ఆశ్చర్యపోయారు. ఒక్కసారిగా RGV డెన్ వైరల్ గా మారింది. ఆర్జీవీ డెన్ అనే పేరుతోనే ఆర్వీ గ్రూప్ తో కలిసి ఓ నిర్మాణ సంస్థని కూడా స్థాపించారు. ఈ ఆర్జీవీ డెన్ తో ట్యాలెంట్ ఉన్నవాళ్లకు, కొత్తవాళ్లకు సినిమా, వెబ్ సిరీస్ లలో అవకాశాలు ఇస్తామని గతంలో ప్రకటించి తాజాగా అవకాశాలు ఎలా ఇస్తారో, ఎలా అప్లై చేయాలో తెలుపుతూ ఆర్జీవీ ప్రకటించారు. ఆర్జీవీ డెన్ కి ఒక వెబ్‌సైట్ రూపొందించారు. ఇందులో డైరెక్టర్స్, రైటర్స్, కెమెరామెన్స్, మ్యూజిక్ డైరెక్టర్స్ కి ప్రస్తుతం అవకాశం ఇస్తున్నట్టు తెలిపారు. మిగిలిన కేటగిరీలలో కూడా త్వరలోనే ప్రకటన విడుదల చేస్తామని అన్నారు. ట్యాలెంట్, ఇంట్రెస్ట్ ఉన్నవాళ్లు ఆ వెబ్‌సైట్ కి వెళ్లి అప్లై చేసుకోండని ఆర్జీవీ తన సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు.ఆర్జీవీ డెన్, ఈ అవకాశాల గురించి ఆర్జీవీ వరుస పోస్టులు చేస్తున్నాడు. ఈ నేపథ్యంలోనే ఆర్జీవీ ఫిలిం ఇనిస్టిట్యూట్స్ పై సంచలన వ్యాఖ్యలు చేశాడు. ఫిలిం ఇనిస్టిట్యూట్స్ అన్ని వేస్ట్ అంటూ ట్వీట్ చేశాడు ఆర్జీవీ. దీంతో ఆర్జీవీ చేసిన ట్వీట్ వైరల్ గా మారింది.

అలాగే.. కొంతమంది ఫిల్మ్ ఇనిస్టిట్యూట్ విద్యార్థులతో నేను ఇంటరాక్షన్ అయినప్పుడు వాళ్ళు పూర్తిగా గందరగోళంగా ఉన్నారు. వాళ్ళు రియాలిటీలో బతకట్లేదు. కమర్షియల్ సినిమాలకు దూరంగా ఆర్ట్ ఫామ్ లో ఉంటున్నారు. సినిమాలు ఎప్పుడూ భావవ్యక్తీకరణగా ఉంటాయి. ఇప్పుడు టెక్నాలజీని వాడుకొని సినిమాలుతీయాలి. కానీ ఫిల్మ్ ఇన్స్టిట్యూట్‌లు దానిని పాడు చేస్తున్నాయి.

అందుకే ఈ ఫిలిం ఇన్‌స్టిట్యూట్‌ల గోల లేకుండా మీకు ఇంట్రస్ట్, ట్యాలెంట్ ఉంటే http://rgvden.com సైట్‌లోకి రండి. ఫిలిం ఇన్స్టిట్యూట్‌లలో నేర్చుకునేదంతా ఒకే దెబ్బకి ఇక్కడ నేర్చుకోవచ్చు. ఎలాంటి ప్రాసెస్ లేకుండా డైరెక్ట్ సినిమాని షూట్ చేసేయండి అని అన్నారు. దీంతో ఆర్జీవీ ఫిలిం ఇన్‌స్టిట్యూట్‌లపై చేసిన ఈ వ్యాఖ్యలు వైరల్ అయి టాలీవుడ్ లో చర్చగా మారాయి.

## బోల్డ్ లుక్‌లో దీపికా పదుకొనే.. వార్నింగ్ ఇచ్చినా బాగుండేదంటూ రణ్‌వీర్ కామెంట్



**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, ఆగస్టు 1:** ఆ మధ్య పఠాన్ సినిమాలోని బేషరమ్ సాంగ్‌లో బికినీ అందాలతో దీపికా చేసిన రచ్చ అంతా ఇంతా కాదు. ఆ పాట రిలీజైన కొన్ని నిమిషాల్లోనే మిలియన్‌లలో వ్యూస్ కొల్లగొట్టింది. ఆ టైమ్‌లో సోషల్ మీడియా మొత్తం దీపికా హ్యాంగోవర్‌లో మునిగిపోయింది. నిజానికి పఠాన్ సినిమాపై అంత హైప్ రావడంలో ఆ పాట కూడా ముఖ్య పాత్ర పోషించిందనడంలో సందేహమే లేదు. నెవర్ బిఫోర్ అనే రేంజ్‌లో దీపికా బికినీలో దర్శనమిచ్చి యూత్‌కు పిచ్చెక్కిచ్చింది. ఇక ఇప్పుడు మరోసారి బికినీలో దర్శనమిచ్చి కుర్రకారు మతి పోగొడుతుంది ఈ హాట్ బ్యూటీ.

తాజాగా దీపికా తన ఇన్‌స్టాలో బ్లాక్ కలర్ బికినీ వేసుకుని ఉన్న ఫోటోను పోస్ట్ చేసింది. వన్స్ ఎపాన్ టైమ్.. నాట్ లాంగ్ ఎగో అనే క్యాప్షన్ పెట్టి ఫోటోను అభిమానులతో పంచుకుంది. దీనిపై దీపికా భర్త, రణ్‌వీర్ సింగ్ 'ముందే ఓ వార్నింగ్ ఇచ్చి ఉంటే బాగుండేదంటూ' కామెంట్ చేయడం విశేషం. ప్రస్తుతం ఆ బికినీ ఫోటో ఇంటర్‌నెట్‌ను షేక్ చేస్తుంది. ది హాట్టెస్ట్ ఫైర్ అంటూ పలువురు నెటిజన్లు ఈ పోస్ట్‌పై కామెంట్స్ చేస్తున్నారు. నటి బిపాసా బసు సైతం ఫైర్ అనే ఎమోజీ పెట్టింది.ఇక దీపికా ప్రస్తుతం రెండు సినిమాలు చేస్తుంది. ప్రభాస్ కల్కితో పాటు ఫైటర్ సినిమా చేస్తుంది. షారుఖ్ నటించిన జవాన్‌లో గెస్ట్ అప్పియరెన్స్ ఇవ్వనుంది. ఇప్పటికే రిలీజైన జవాన్ టీజర్‌లో ఓ రెండు సెకండ్ల పాటు కనిపించి అభిమానులకు సర్‌ప్రైజ్ గిఫ్ట్ ఇచ్చింది. ఈ సినిమాలో దీపికా పాత్ర ఎమైయ్యుంటుందా అనే క్యూరియాసిటీని క్రియేట్ చేసింది.

Published by: Rathnasri Latha on Behale of RRR Media Patel Nagar chowrasta.. Amberpet.. Hyderabad.. Telangana. 500013 cell: 888643 1510, 9949 152838